జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 27, నవంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

# గాంధీలో అరుదైన శస్త్రచికిత్స



వివరాలు 2లో..




### రంగారెడ్డి జిల్లా ఉనికి లేకుండా చేసేందుకే జిహెచ్ఎంసిలో
# మున్సిపాలిటీల విలీనం

- మున్సిపాలిటీల విలీనంపై త్వరలో ఉద్యమం
- దీక్షా దివాస్ రోజు ప్రతి ఇంటిపై బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్ష దివాస్ సన్నాహక కార్యక్రమం
- పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



రాజేంద్రనగర్,నవంబర్ 26 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా ఉనికి లేకుండా చేసేందుకే జిహెచ్ఎంసి లో మున్సిపాలిటీల విలీనమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో నవంబర్ 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులతో

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఫైనాన్షియల్ ఆడిట్ ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం



శేరిలింగంపల్లి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):ఫైనాన్షియల్ ఆడిట్ ఎక్సలెన్స్ సెంటర్ (సీఓఈఎఫ్ఏ)ను భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సీ అండ్ ఏజీ) శ్రీ కె. సంజయ్ మూర్తి ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభించారు. సీఓఈఎఫ్ఏ ప్రారంభ కార్యక్రమంలో సీ అండ్ ఏజీలోని ఇతర అధికారులతో పాటు డిప్యూటీ సీ అండ్ ఏజీ (కమర్షియల్ అండ్ రిపోర్ట్ సెంట్రల్) ఆనంద్ మోహన్ బజాజ్, జాతీయ ఆడిట్, అకౌంట్ల అకాడమి (ఎన్ఏఏఏ) లో అడిషనల్ డిప్యూటీ సీ అండ్ ఏజీ, డీజీ ఎస్. అలోక్ పాల్గొన్నారు.ప్రభుత్వ రంగ ఫైనాన్షియల్ ఆడిటింగ్‌లో మేలైన మార్పుల్ని ప్రవేశపెట్టాలని సంకల్పించి,దీని కోసం జ్ఞానాధారిత వేదికగా

వివరాలు 5లో..

# భారత రాజ్యాంగం చాలా గొప్పది

- అంబేద్కర్ సంఘం, సమత సైనిక్ దళ్ సంఘం ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు
- చేవెళ్లలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అంబేద్కర్ సంఘం నాయకులు

వివరాలు 4లో..





# మహానగరంతో పాటు మహేశ్వరం అభివృద్ధి

- మున్సిపాలిటీల విలీనంతో సమగ్ర అభివృద్ధి పట్టణ ప్రణాళిక
- త్వరలో డివిజన్ల పునర్విభజన, సర్కిల్, జోనల్ ఆఫీసుల ఏర్పాటు
- కందుకూర్, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారం
- నవంబర్ 26, 2008 ముంబై దాడుల మృతులకు నివాళి

6లో..

## అబ్దుల్లాపూర్ మెట్ లో నూతనంగా హరిహర కార్ డెటైలింగ్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 26 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో నూతనంగా స్థాపించిన హరి హర కార్ డిటైలింగ్ %డ% కార్ ఫోమ్ వాష్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,హరి హర కార్ డిటైలింగ్ %డ% కార్ ఫోమ్ వాష్ స్థాపించిన దుబ్బాక బాలయ్య,ఇరుగు యాదయ్య తో పాటు మాజీ మండల కో-ఆప్షన్ గౌస్ పాషా,మాజీ ఎంపీటీసీ వెంకటేష్,అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర లింగం గౌడ్, మద్ది శివ గౌడ్ ,రఘు యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగం

**-రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి**

**రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు రాజ్యాంగ దినోత్సవం, పాల్గొన్న డిపో మేనేజర్ కృష్ణారెడ్డి**



**రాజేంద్రనగర్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మరియు విశిష్టత కలిగిన రాజ్యాంగం అని పేర్కొన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లే ఈ రాజ్యాంగం నిర్మితమైందని అన్నారు. రాజ్యాంగ రాజ్యాంగ స్ఫూర్తితో స్ఫూర్తితో అందరూ రాజ్యాంగం, ఇచ్చినఅవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ తమ బాధ్యతలను నెరవేర్చాలని, అన్నారు. రాజ్యాంగం అందరికీ సమానత్వాన్ని కల్పించింది అన్నారు. అందరికీ ధనిక పేద తేడా లేకుండా స్త్రీ పురుష బేధాలు లేకుండా ఉద్యోగాల్లో గాని విద్యలో గాని కానీ రాజకీయాల్లో గాని అన్ని సమానంగా అవకాశాలు కల్పించింది అన్నారు. రాజ్యాంగ సమగ్రతను కాపాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో కమిటీ ముఖ్య సలహాదారులు వడ్డే చంద్రయ్య, డిపో కమిటీ కార్యదర్శి ఎస్ కృష్ణ మరియు డిపో డిపో కమిటీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 46 వ జీవో ను రద్దు చేయాలి

**- బీసీ ఉద్యమ నేతల హెచ్చరిక.**

**- భారత రాజ్యాంగ దినోత్సవంసందర్భంగా బీసీల నిరసన**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ బీసీ జెఎసి అధ్యక్షుడు దుస్స యాదగిరి నేత 46భారత రాజ్యాంగం ఉద్దేశించిన సామాజిక న్యాయం కు వ్యతిరేకంగా బీసీల హక్కులను కాలరాస్తే సహించేది లేదని పలువురు బీసీ ఉద్యమ నేతలు హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ లో పలువురు బీసీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం ఎల్బీనగర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వద్ద భారత రాజ్యాంగ ప్రతులను ప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, దురుద్దేశపూర్వకంగా రిజర్వేషన్లను తక్కువ చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు 23 శాతం అమలు చేస్తూ తీసుకుని వచ్చిన 46 వ జీవో ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ బీసీ జెఎసి అధ్యక్షుడు దుస్స యాదగిరి



నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ నేతలు బొమ్మ రఘురామ్ నేత, చామకూర రాజు, ఎర్ర మాద వెంకన్న, కెవి గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి, ఉపేంద్ర యాదవ్, బొల్లంపల్లి ఆంజనేయులు, తడ్క యాదగిరి, కొండల్ గౌడ్, రాష్ట్ర కార్మిక సంక్షేమ అధ్యక్షులు చల్వా చారి సింగారం శ్రీనివాస్, లింగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా ఉనికి లేకుండా చేసేందుకే జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీల విలీనం

**-మున్సిపాలిటీల విలీనంపై త్వరలో ఉద్యమం**

**-దీక్షా దివాస్ రోజు ప్రతి ఇంటిపై బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి**

**-మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**-శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్ష దివాస్ సన్నాహక కార్యక్రమం**

**- పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**రాజేంద్రనగర్,నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా ఉనికి లేకుండా చేసేందుకే జిహెచ్ఎంసి లో మున్సిపాలిటీల విలీనమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో నవంబర్ 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులతో సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న సంగతి ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఆ దీక్షదివాస్ రోజున ప్రతి ఒక్కరము ఓ పండగల జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29వ తేదీన ప్రతి ఒక్క ఇంటిపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి వేడుకలు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ చేసిన త్యాగాలను పదేళ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఈ వేడుకలలో ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా పై పగబట్టారని, దానిలో భాగంగానే రంగారెడ్డి జిల్లా ఉనికి లేకుండా చేయడమే లక్ష్యంగా జిల్లాలోని మున్సిపాలిటీలని జిహెచ్ఎంసి లో విలీనం చేశారన్నారు. ఇప్పుడిప్పుడే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రభుత్వం నుంచి నిధులు రాకుండా మున్సిపాలిటీల నిధులతోనే ఎంతో అభివృద్ధి జరుగుతున్నాయని, జిహెచ్ఎంసి లో విలీనం చేయడం వల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలను విలీనం చేసిన దానిపై త్వరలో ఉద్యమం ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, కార్తీక్ రెడ్డి,క్యామ మల్లేష్, పాండురంగ రెడ్డి, బంటి, దిద్యాల శ్రీనివాస్,బుర్కుంట సతీష్, చెక్కల ఎల్లయ్య, మోహన్ రావు, సత్యనారాయణ గౌడ్, దీప మల్లేష్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు, సీతారాం ధూళిపాక, రఘు యాదవ్, రాము యాదవ్, గుంటి చరణ్, రాజేష్ యాదవ్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# గాంధీలో అరుదైన శస్త్రచికిత్స



**సికింద్రాబాద్ నవంబర్ 26, (ప్రజా జ్యోతి )** : గాంధీ దవాఖానలో అరుదైన శస్త్ర చికిత్స చేసినట్టు ఆ దవాఖాన సూపరింటెండెంట్ ఎన్.వాణి తెలిపారు. శ్వాస అందక ఇబ్బంది పడుతున్న ఓ యువకుడికి గాంధీ దవాఖాన పునర్జన్మ ఇచ్చినట్టు ఆమె వెల్లడించారు. ఈ మేరకు డాక్టర్ వాణి బుధవారం నాడు పత్రికా సమావేశంలో శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విజయ్‌కుమార్ కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆగస్టు 13న అతను పాయిజన్ తాగాడు. వెంటనే తల్లిదండ్రులు వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పాయిజన్ ఎక్కువగా తాగడంతో శ్వాసనాళాలు దెబ్బతిన్నాయి. దీంతో అక్కడి వైద్యులు ఆగస్టు 25న ట్రకోస్టోమీ శస్త్రచికిత్స చేసి, సెప్టెంబర్ 5న డిశ్చార్జ్ చేశారు. అయితే, 15 రోజుల తర్వాత అతనికి మళ్లీ శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రోగి నిమ్స్‌లో చేరగా, అక్కడి వైద్యులు బెలూన్ డైలేషన్ చికిత్స చేశారు. కానీ, అతని స్థితి మెరుగు కాకపోవడంతో గాంధీ దవాఖానను సంప్రదించారు. అన్ని పరీక్షలు జరిపిన గాంధీ వైద్యులు నవంబర్ 12న అత్యంత క్లిష్టమైన ట్రికియల్ సర్జరీ చేశారు. ఇప్పుడు పేషెంట్ ఆరోగ్యంగా ఉన్నట్టు, శ్వాస కూడా సజావుగా తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. ఈ చికిత్స అరుదైన, క్లిష్టమైన ఈ సర్జరీని ఇతర దవాఖానల్లో చేయరని, పైగా దీనికి ప్రైవేట్ దవాఖానల్లో సుమారు 10-15 లక్షల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద గాంధీలో ఉచితంగా చికిత్స చేసి, యువకుడికి పునర్జన్మ ప్రసాదించినట్టు ఆమె తెలిపారు. వైద్యులు జి.రవీందర్, ఎం.త్రిభువన్, వై.హర్షిత, రాజశేఖర్, భూపేంద్ర, రాథోడ్, దీప్తి, మురళి, కిరణ్, శ్రేయ, సువర్చ, సంబంధిత సిబ్బంది ఈ శస్త్రచికిత్సలో భాగమైనారని ఈ సందర్భంగా వారిని సూపరింటెండ్ వాణి అభినందించారు.

# గణేష్ నగర్ కాలనీ అభివృద్ధి కార్యక్రమాలు

## రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్‌లోని గణేష్ నగర్ కాలనీ ఫేస్–1 ను రెండు దశాబ్దాలుగా వేధించిన ముంపు సమస్య, డ్రైయినేజీ వ్యవస్థ, రోడ్ల దయనీయ పరిస్థితికి ఈ రోజు ముగింపు పలుకుతూ, రూ. 1.80 లక్షల వ్యయంతో స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్ %–% డ్రైయినేజీ %–% సీసీ రోడ్డు అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి , మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ స్థానిక కాలనీ ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిసారి వర్షం పడితే ప్రజలు భయంతో గడిచే రోజులు ఇక మాయం అయ్యిందని కాలనీ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు అందరిని సమన్వయం చేసి శాశ్వత పరిష్కార పనులు చేసి చూపిన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిసర 20 కాలనీలకు పైగా సమస్య పరిష్కారానికి సహకరించిన అప్పటి కమిషనర్ ఆమ్రపాలి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్ ఆర్ అండ్ బి అధికారి ధర్మేందర్ జిహెచ్ఎంసి అధికారులు పట్ల కూడా ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలకతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ అభివృద్ధి పనులతో గణేష్ నగర్ కాలనీ ఫేస్–1 లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైయినేజి ప్రవాహం సక్రమం, రోడ్లకు శ్రేయస్సు, ప్రజల జీవన స్థాయికి ఉపశమనం కలిగిందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేసిన అనంతరం శానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గణేష్ నగర్ కాలనీ ఫేస్–1 అధ్యక్షులు సత్యనారాయణ, మౌలానా బాబా, సతీష్ చంద్, శ్రీను ప్రకాష్, సురేష్ గౌడ్, నాగేష్ గౌడ్, సుధాకర్ మరియు ఇతర పార్టీల నాయకులు హరీష్ రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, వేములయ్య గౌడ్, మొరిశెట్టి సంతోష్ కుమార్, జైపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, శ్రీధర్ గౌడ్, గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

## రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత - ఎర్ర యాకన్న



**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న అధ్యక్షత వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారత మహా రత్నుడు, భారత ప్రజాస్వామ్యానికి శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎర్ర యాకన్న మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మనందరికీ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, న్యాయం అనే ప్రాథమిక హక్కులను ప్రసాదించిన గొప్ప పత్రం. భారత గణతంత్రాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలబెట్టడానికి రాజ్యాంగం బలమైన పునాది" అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, సమాజంలో ఉన్న వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, నిజాయితీతో ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం పత్రిక ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి నగేష్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి రంజిత్ ముదిరాజు, జాయింట్ సెక్రెటరీ అంజిబాబు, సుజాత, సభ్యులు బబ్బికాంత్, అనిల్ కిషోర్, శివ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి పునాది - రాజ్యాంగ దినోత్సవం

- ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం
- విద్యార్థులు సైబర్ మోసాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- బాలానగర్ సీఐ నర్సింహా రాజు




**బాలానగర్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారని సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎమ్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని గర్వంగా తెలిపారు. దీని రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షత వహించిన ముసాయిదా కమిటీ ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిందని, ఇందులో 395 ఆర్టికల్స్, 22 భాగాలు, 12 షెడ్యూల్స్ ఉన్నాయన్నారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను పునరుద్ఘాటించడంతోపాటు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలను నొక్కిచెప్పారు.

**సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన:**
ఇటీవల సైబర్‌నేరాలు అధిక మయ్యాయని, ప్రస్తుతం మొబైల్ ద్వారానే 80 % సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టేందుకు ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దని, వెంటనే పోలీసులను సంప్రదించి సహకరించాలన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అరుణజ్యోతి తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి జన్మదిన వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి జన్మదిన శుభ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆశా నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, నరసింహులు, సూరిబాబు, లక్ష్మణ్, రాజు గౌడ్, మాణిశ్వర రావు, శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన బండి రమేష్



**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నూతనంగా శాసనసభ్యుడిగా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ ని ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమం అసెంబ్లీలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని రమేష్ సూచించారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది

## ఈనెల 29న దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలి

## కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని గుర్తుచేస్తూ ఈనెల 29న దీక్షా దివాస్ విజయవంతం చేయాల్సిందిగా కోరుచు.. తెలంగాణ భవన్లో బుధవారం మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన ప్రాణాలను సైతం అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఆయన సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా మనందరం కృషి చేయాలని ఈనెల 29వ తేదీన దీక్ష దివస్ విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల అందజేత



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్ నవంబర్ 26, (ప్రజా జ్యోతి )** నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలం లోని 27 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గణేష్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతి తో కలిసి అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ పేదింటి కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా వివాహం చేసిన ప్రతి పేద కుటుంబానికి 1,00,116/- లను అందజేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరింత త్వరగా మంజూరు అవుతున్నాయని, ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందజేసి పేద ప్రజల ఇళ్లల్లో ప్రతిరోజు పండుగ జరిగేలా కృషి చేస్తుందని చెప్పారు.

## మహేశ్వరం యూత్ కాంగ్రేస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి

### మహేశ్వరం యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్



**మహేశ్వరం, నవంబర్ 26,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ మీటింగ్ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె ఎల్ ఆర్ పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అధితులు గా కొండకళ్ల నాగేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, హాజరయ్యారు,. ఈ కార్యక్రమం లో రాంచరణ్ రెడ్డి జిల్లా ఇంచార్జి, మహేశ్వరం యూత్ కాంగ్రేస్ ఇంచార్జ్ అసిఫ్ , నాగేందర్, ప్రేమ్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రేస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, మహేశ్వరం మండల రాకేష్, బాలాపూర్ మండల్ గడ్డం జనార్దన్, మండల్ ప్రెసిడెంట్ రాజు ,రవికాంత్ రెడ్డి, యూత్ కాంగ్రేస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, మండల్ ప్రెసిడెంట్స్, పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి వెండి ఆభరణాల కోసం రూ. 1,01,000 లక్షలు విరాళం

### అందజేసిన సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్



**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) :** సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ ఆలయాలకు విరాళం అందించడంలో, నిరుపేదలకు చేయూతనియడంలో ఎల్లప్పుడు ముందుండి తన సేవా భావాన్ని తెలుపుతున్నారు. బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ పద్మా నగర్ లో గల స్కందగిరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి వెండి ఆభరణాల కోసం రూ. 1,01,000 లక్షల విరాళాన్ని శ్రీ కృష్ణన్ రాజమని మేనేజింగ్ ట్రస్టీ కి సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వం, సంజయ్ యాదవ్, అనురాధ యాదవ్, లయన్ సంజయ్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే దిక్సూచి

**- చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**
**- బిజెపి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



**చేవెళ్ల నవంబర్ 26(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం ప్రపంచానికి దిక్సూచి అని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాల సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ , బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ప్రజలందరూ సమానత్వంతో కలిసి జీవించడానికి దిక్సూచిగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించాడని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించుకున్న భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదని స్పష్టం చేశారు. దేశంలో కుల మత ప్రాంతీయ బేధాలు లేకుండా మనుగడ సాగిస్తున్నామంటే అది మన రాజ్యాంగం గొప్పతనం అని తెలిపారు. రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని అన్నారు. దేశంలో భారత రాజ్యాంగం ఆమోదించబడి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత రాజ్యాంగమని ప్రాథమిక హక్కులు లౌకికవాదం మనకు రాజ్యాంగం నుంచి కల్పించబడ్డయన్నారు. భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శం అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, బిజెపి నాయకులు శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్ రెడ్డి గణేష్, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

# నార్త్‌జోన్ లో జ్యువెలరీ, ఎలక్ట్రానిక్ షాపులకు పోలీస్ ల హెచ్చరిక




**సికింద్రాబాద్ నవంబర్, 26 (ప్రజా జ్యోతి ):** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాల్, ఐపీఎస్ ఆధ్వర్యంలో జ్యువెలరీ షాపులు, హై-వాల్యూ ఎలక్ట్రానిక్ గూడ్స్ దుకాణాల యజమానులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 50కి పైగా ప్రతినిధులు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ దుకాణాలు తప్పనిసరిగా పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ బి ఎన్ ఎస్ ఎస్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. షాపుల్లో 24 గంటలపాటు పని చేసే సి సి టీ వి వ్యవస్థలు, పానిక్ బటన్లు, అలారం సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీ మొత్తాల కొనుగోళ్లలో కస్టమర్ వెరిఫికేషన్ తప్పనిసరి అని తెలిపారు. ఉద్యోగులందరి బ్యాక్‌గ్రౌండ్ చెక్ తప్పనిసరి చేస్తూ, దుకాణాల్లో పనిచేసే సిబ్బంది వివరాలు పూర్తిగా నమోదు చేయాలని ఆదేశించారు. దొంగతనాల్లో పాల్గొన్న నేరస్తులు పబ్లిక్ ప్రదేశాల్లో చైన్‌స్నాచింగ్ ద్వారా దొంగిలించిన బంగారాన్ని దుకాణాలకు విక్రయించే ప్రయత్నాలు పెరిగాయని డీసీపీ హెచ్చరించారు. దొంగిలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన షాపుల పై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. సైబర్ మోసాలు, క్యూ అర్ కోడ్, యూ పి ఐ ఫ్రాడ్‌ల ద్వారా జరుగుతున్న మోసాలను గుర్తించే విధంగా సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రి వేళల్లో గార్డులు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ స్పష్టం చేశారు. గార్డులు నిద్రపోవడం వంటి నిర్లక్ష్యాలు దుకాణాల భద్రతకు పెద్ద ముప్పు అవుతాయని అన్నారు. షాపుల చుట్టూ ఉన్న బలహీన ప్రాంతాలు, వెనుక గోడలు, వెంటిలేషన్ గ్యాప్‌లు, ఏ సి ఓపెనింగ్‌ల పై సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి ఎలాంటి లోపాలున్నా వెంటనే సరి చేయాలని ఆదేశించారు. ఫెస్టివల్ ఆఫర్లు, ప్రత్యేక సేల్స్ లేదా పబ్లిక్ ఆకర్షించే ఈవెంట్లను నిర్వహించే ముందు స్థానిక పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాడిన బంగారం లేదా ఉపయోగించిన ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసే సమయంలో పూర్తి వెరిఫికేషన్ చేయాలని హెచ్చరించారు. సమావేశం ముగింపులో, జ్యువెలరీ, ఎలక్ట్రానిక్ దుకాణాల యజమానులు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# భారత రాజ్యాంగం చాలా గొప్పది

**- అంబేద్కర్ సంఘం, సమత సైనిక్ దళ్ సంఘం ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు**
**- చేవెళ్లలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**
**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అంబేద్కర్ సంఘం నాయకులు**



**చేవెళ్ల నవంబర్ 26(ప్రజా జ్యోతి):** ప్రపంచంలోకెల్ల భారత రాజ్యాంగం చాలా గొప్పదని, ప్రజల కు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విషయాల్లో సమానత్వం కల్పించిందని సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సామాజిక ఆర్థిక రాజకీయ విషయాల్లో సమానత్వం కల్పించిందని తెలిపారు. అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో గొప్పవారని కొనియాడారు. భారత దేశంలో రాజ్యాంగం సర్వోన్నతమైనదని దేశంలోని అన్ని వ్యవస్థలు సంస్థలు రాజ్యాంగానికి లోబడి పని చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనికుల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రాంచందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా కోశాధికారి వినోద్ మండల అధ్యక్షుడు మల్లేపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కావలి గణేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తలారి శ్రీనివాస్, బీమ్ రాజు సన్నపు నర్సింలు, వినోద్ గౌడ్, సాలె శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, కలీం, నరేందర్ షరీఫ్, మొండివాగు ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.





# కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

**- ఎఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి**





**మహేశ్వరం, నవంబర్ 26, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలోని 6, 26వ డివిజన్ లోని గడ్డం ఎంక్లేవ్ ఫేస్ 1, 2, 3 అరవింద్ కాలనీ సమస్యలను కాలనీ ప్రతినిధుల విన్నపం మేరకు పర్యటించి అక్కడి సమస్యలను పరిశీలించి వాటిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కె ఎల్ ఆర్ ,మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కమిషనర్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎఐసిసి విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లే కాలనీలలో ఇన్ని సమస్యలు ఉన్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో సమస్యలను వెనువెంటనే పరిష్కారం అవుతాయని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది ఇది ప్రజా పాలన ప్రజలకు సేవ చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి రాకేష్ రెడ్డి, ఫేజ్ 1 ప్రెసిడెంట్ రవి, జనరల్ సెక్రటరీ సుబ్బయ్య, చందు, రాకేష్ రెడ్డి, ఫేజ్ 2 ప్రెసిడెంట్ నరసింహ గౌడ్, ట్రెజరర్ నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి, ఫేజ్ 3 ప్రెసిడెంట్ లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ యాదయ్య, అనిల్ రెడ్డి, మరియు కాలనీ సభ్యులు శ్రీధర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలపై యూనియన్ డిమాండ్

**11 ఏళ్లలో ఒక్కసారి కూడా మీటర్ చార్జీలు పెంపు లేదు**

**ఆర్టికల్ 21 ప్రకారం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి**




**బోయినపల్లి, నవంబర్ 26. (ప్రజాజ్యోతి):** మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలని తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. తిరుమలగిరిలోని ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ మాట్లాడుతూ గత 11 ఏళ్లలో బస్ చార్జీలు 6 సార్లు, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు 3 సార్లు, ఎమ్మెల్యేల జీతాలు 300% వరకు పెరిగినా, ఆటో మీటర్ చార్జీలు ఒక్కసారైనా పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ మార్గాల్లో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మానవ హక్కుల కమిషన్‌లో పిర్యాదు చేయగా, రాజ్యాంగ ఆర్టికల్ 21 ప్రకారం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం వల్ల మీటర్ ఛార్జీల పెంపు జనవరి నెలలో అమలయ్యే అవకాశం ఉందని చెప్పారు. కొన్ని రాజకీయ ప్రేరేపిత సంఘాలు తమ ప్రయోజనాల కోసం ఆటో డ్రైవర్లను రోడ్డు మీదకు తీసుకువెళ్లి ధర్నాలు చేయించే ప్రయత్నాలు చేస్తున్నాయని హెచ్చరిస్తూ "అవసరం లేని వివాదాల్లో ఇరుక్కోకుండా, వారి మాటలు నమ్మి మోసపోవద్దు" అని ఆటో డ్రైవర్లకు శివానంద్ విజ్ఞప్తి చేశారు.

# సినిమా థియేటర్స్ లో టికెట్స్ ధరలు పార్కింగ్ దోపిడీని నియంత్రించాలి

**- విచ్చలవిడి దోపిడీని అరికట్టాలని, లేకుంటే ఆందోళన చేస్తాం**

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రవికుమార్**

**- ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్**





**మహేశ్వరం, నవంబర్ 26, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో సినిమా మాఫియా పెరిగిపోతుందని, సామాన్య ప్రజలు థియేటర్ కి వెళ్లి సినిమా చూసే పరిస్థితి లేకుండా చేశాయని విచ్చలవిడి దోపిడీని అరికట్టాలని, లేకుంటే ఆందోళన చేస్తామని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) నాయకులు హెచ్చరించారు హైదరాబాద్ నగర కమిటీ సమావేశం విద్యానగర్లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రవికుమార్ మాట్లాడుతూ "ప్రజలు ఆహ్లాదం కోసం సినిమాకి వెళ్తుంటారు. మరికొంత మంది కుటుంబంతో సహా వెళ్తారు. ఇపుడు సామాన్యులు థియేటర్ కి వెళ్లి చూడలేని పరిస్థితిని సినిమా మాఫియా వాళ్ళు చేశారని ఆరోపించారు. ఒక కుటుంబం సినిమా చూడాలంటేరెండు నుంచి మూడు వేల ఖర్చు అవుతుంది. తినుబండారాలు నుండి మొదలుకొని కూల్ డ్రింకులు, టికెట్ ధరలు అన్ని అధిక ధరలకు అమ్ముతున్నారని అన్నారు. నీసం బయట నుండి తీసుకు వెళ్లనివ్వకుండా థియేటర్లు అమ్ముకునేలా చేసి, అధిక ధరలకు అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వమే టికెట్లు రేట్లు పెంచమని, రేట్లు పెంచితే చర్యలు తీసుకుంటామని చెప్పినటువంటి రేవంత్ ప్రభుత్వం ఈరోజు అదే సినిమా మాఫీయాకి వత్తాసు పలుకుతున్నట్లు ఉంది. సినిమా హాల్లో సీట్లు కూడా మామూల సీట్లకు కూడా అధిక రేటు వసూల్ చేస్తున్నారు. వీటిపై ప్రభుత్వం విచారణ జరపాలని కోరుతున్నాం. ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగానే ఐ బొమ్మ రవి పుట్టుకు వచ్చారని, పైరసీ చేసిన రవికే యువత సమాజం మద్దతు ఇస్తున్నారంటే ప్రభుత్వం, సినీరంగ పెద్దలు పునరాలోచించుకోవాలని హితవు పలికారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు బి ఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్ మాట్లాడుతూ..సినిమా థియేటర్ల అన్ని రకాల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వము అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.వై.ఎల్ ఆధ్వర్యంలో కార్యచరణని రూపొందించుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఉపాధ్యక్షులు బంగారు శ్రీనివాస్, కోశాధికారి ప్రకాష్, రాజు, నరేష్, కొల్లూర్ శంకర్, సురేశ్, అంజి, ఇతర తదితరులు పాల్గొన్నారు.

# సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీన 'సంకల్ప్ దివాస్'...

**- పద్మశ్రీ జాదవ్ పయెంగ్ కు సంకల్ప్ కిరణ్ పురస్కారం..**

**- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు**



**ఖైరతాబాద్, నవంబర్ 26(ప్రజాజ్యోతి) :** సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీన 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం జరగనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతావాది, వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్, ప్రతి సంవత్సరం నవంబర్ 28న 'సంకల్ప్ దివాస్'ను నిర్వహిస్తున్నారు. అదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారన్నారు. సమాజ సేవే క్ష్యంగా 'సుచిరిండియా ఫౌండేషన్'ను స్థాపించింది సుచిరిండియా గ్రూప్. ఈ సంస్థ ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజానికి తమ వంతు సేవ చేస్తుంది. అలాగే సమాజానికి విశేష సేవ చేస్తున్న ప్రముఖులని గుర్తించి, వారిని సత్కర్తించడంలోనూ సుచిరిండియా ఫౌండేషన్ ముందుంటుందన్నారు. సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే 'సంకల్ప్ దివాస్'కి ఎంతో విశిష్టత ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రముఖుల సేవలను గుర్తించి వారిని 'సంకల్ప్ కిరణ్ పురస్కారం'తో సత్కరిస్తుంటారని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలుగా, ప్రతి ఏడాది గొప్ప మానవతావాదులను గుర్తించి వారిని సత్కరిస్తున్నారు. వారిలో అన్నా హజారే, కిరణ్ బేడీ, సుందర్‌లాల్ బహుగుణ, సందీప్ పాండే, జోకిన్ అర్పుతం, మేరీ కోమ్ వంటి ఎందరో ప్రముఖులు ఉన్నారు. ఈ సంవత్సరం 'సంకల్ప్ దివాస్'లో "ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా" పద్మశ్రీ జాదవ్ పయెంగ్ ను 'సంకల్ప్ కిరణ్ పురస్కారం'తో సత్కరించనున్నారు. నవంబర్ 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ లోని మౌంటైన్ హైట్స్, శిల్పారామం, హైటెక్ సిటీ లో 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ వేడుకకి మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.

# హైదరాబాద్‌లో ఫైనాన్షియల్ ఆడిట్ ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఫైనాన్షియల్ ఆడిట్ ఎక్సలెన్స్ సెంటర్ (సీఓఈఎఫ్ఏ)ను భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సీ అండ్ ఏజీ) శ్రీ కె. సంజయ్ మూర్తి ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభించారు. సీఓఈఎఫ్ఏ ప్రారంభ కార్యక్రమంలో సీ అండ్ ఏజీలోని ఇతర అధికారులతో పాటు డిప్యూటీ సీ అండ్ ఏజీ (కమర్షియల్ అండ్ రిపోర్ట్ సెంట్రల్) ఆనంద్ మోహన్ బజాజ్, జాతీయ ఆడిట్, అకౌంట్ల అకాడమి (ఎన్ఏఏఏ) లో అడిషనల్ డిప్యూటీ సీ అండ్ ఏజీ, డీజీ ఎస్. అలోక్ పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ ఫైనాన్షియల్ ఆడిటింగ్‌లో మేలైన మార్పుల్ని ప్రవేశపెట్టాలని సంకల్పించి, దీని కోసం జ్ఞానాధారిత వేదికగా తోడ్పడే ఒక శ్రేష్ఠత కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న ఆశయాన్ని నెరవేర్చడానికి సీఓఈఎఫ్ఏను స్థాపించారు. ఈ మార్పుల్ని ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్ఈలు), స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలు (ఏబీలు)తో పాటు పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్‌బీలు) దృష్టిలో పెట్టుకొని తీసుకురానున్నారు. పబ్లిక్ ఫైనాన్స్ వ్యవస్థలు అంతకంతకూ సంక్లిష్టం, విస్తృతం అవుతున్న కారణంగా కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లర్నింగ్ (ఎంఎల్) ఆధారంగా పనిచేసే పరికరాలనూ, సాంకేతికతనూ ఉపయోగించుకుంటూ సునిశితమైన అవగాహనతో ఆడిటింగ్‌ను చేపట్టాల్సిన బాధ్యత కీలకంగా మారింది. ఆధునిక డిజిటల్ సాధనాల సాయంతో, ప్రపంచంలోని అత్యుత్తమ పద్ధతుల్ని అనుసరిస్తూ, మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సిబ్బందిని కూడా సుశిక్షితులుగా తీర్చిదిద్ది దేశ, విదేశాల్లో ప్రభుత్వ రంగ ఆడిటింగ్ స్థాయిని పెంచడానికి భవిష్య కాలానికి అనుగుణంగా అనుబంధ విస్తారిత వ్యవస్థను నెలకొల్పాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ అవసరాన్ని తీర్చాలని ఎక్సలెన్స్ సెంటర్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ వ్యయంలో జవాబుదారీతనానికీ, పారదర్శకతకూ పెద్ద పీట వేసేందుకు భారత సీ అండ్ ఏజీ మార్గదర్శకత్వంలో సీఏఈఎఫ్ఏ... పరిశోధన, నవకల్పన, విధానపరమైన మద్దతులతో పాటు సామర్థ్యాల పెంపునకు ఒక కూడలి (హబ్)గా పనిచేయనుంది. ఆర్థిక నిర్వహణ తీరుతెన్నులు రోజురోజుకూ పెనుమార్పులకు లోనవుతున్న నేపథ్యంలో వాటిని అవగాహన చేసునకొనేందుకు కావలసిన నైపుణ్యాలనూ, సాధనాలనూ, జ్ఞానాన్నీ సంపాదించుకోవడంలో ఆడిటర్లకూ, ఆడిట్ సంస్థలకూ, ఇతర ఆసక్తిదారులకూ సీఓఈఎఫ్ఏ అండదండలను అందిస్తుంది.

# మహానగరంతో పాటు మహేశ్వరం అభివృద్ధి

- మున్సిపాలిటీల విలీనంతో సమగ్ర అభివృద్ధి పట్టణ ప్రణాళిక
- త్వరలో డివిజన్ల పునర్విభజన, సర్కిల్, జోనల్ ఆఫీసుల ఏర్పాటు
- కందుకూర్, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారం
- నవంబర్ 26, 2008 ముంబై దాడుల మృతులకు నివాళి



**మహేశ్వరం, నవంబర్ 26,(ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ లో మహేశ్వరం నియోజకవర్గం రెండు మున్సిపాలిటీలు, రెండు కార్పొరేషన్లు విలీనం చేయటం హర్షనీయమని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మెట్రో నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో శివారు గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలపటం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని కేఎల్ఆర్ అన్నారు. గతంలోనే కె ఎల్ ఆర్ తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలు, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లను గ్రేటర్ లో విలీనం చేయనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులకు కొద్ది నెలల క్రితమే సంకేతం ఇచ్చారు. ఇప్పుడు అదే నిజం అయింది. ఓ ఆర్ఆర్ లోపల ఉన్న 27 పురపాలికలను జిహెచ్ఎంసి లో అంతర్భాగం చేయటం వల్ల పట్టణ ప్రణాళిక ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని లక్ష్మారెడ్డి తెలిపారు. కందుకూరు, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారంగా నిలవనుందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ శివారు మున్సిపాలిటీల విలీనంతో మినీ తెలంగాణగా మారనుంది. త్వరలోనే డివిజన్ల పునర్విభజన జరిగితే జనాభా ప్రతిపాదికన, దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద మహానగరంగా గ్రేటర్ హైదరాబాద్ కీర్తికెక్కనుంది. విస్తరణతో దాదాపు 2 కోట్ల జనాభాకు పాలన సౌలభ్యం, నగరవాసులకు మెరుగైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని %ఖూ=% అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో విలీన పురపాలకలు శరవేగంగా అభివృద్ధి దిశలో పయనిస్తాయని తెలిపారు. 2008 నవంబర్ 26 ముంబై దాడుల్లో 166 మంది అసువులుబాయగా అనేక మంది గాయపడ్డారు. మృతి చెందిన వారికి నివాళి అర్పించారు.

## దుబాయ్ గేట్ వైష్ణమాత టెంపుల్ బస్తీలో ఎలక్ట్రికల్ సమస్యల సమీక్ష

### గల్లీల్లో కొత్త ఎలక్ట్రిక్ పోల్స్, బంచ్ కేబుల్స్ వేయాలని ఆదేశాలు

### ప్రజల భద్రతే ప్రధానం: కార్పొరేటర్ నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి, నవంబర్ 26. (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్‌లోని బుధవారం దుబాయ్ గేట్ వైష్ణమాత టెంపుల్ ఆపోజిట్ బస్తీ ప్రాంతంలో గల్లీలలో ఎలక్ట్రికల్ వైర్లు కిందికి వేలాడుతూ ఉండటంతో స్థానికులకు తీవ్ర అసౌకర్యం నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు. వైర్లు ప్రమాదానికి దారితీయకుండా ఉండేందుకు గల్లీల్లో తిరిగి ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేసి, బంచ్ కేబుల్ వేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, దామోదర్ వర్మ, పవన్ స్వామి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ గీతా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల నవంబర్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్ బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని, రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతృత్వం వంటి మౌలిక విలువలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. రాజ్యాంగం కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయ శాస్త్రం విభాగం అధ్యాపకులు రాజ్యాంగ నిర్మాణ చరిత్ర ప్రధాన అంశాలు ప్రజాస్వామ్య పరిపాలనలో దాన్ని పాత్రపై సంక్షిప్త ప్రసంగం చేశారు. అనంతరం విద్యార్థులతో సంవిదానిక ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, డాక్టర్ మాలిక్, విట్టల్ విష్ణుప్రియ, విజయలక్ష్మి, రఫీయా సుల్తానా, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ దినోత్సవ ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,నవంబర్ 26 (ప్రజాజ్యోతి):** గౌలిదొడ్డిలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు భారత రాజ్యాంగ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టి అంజయ్యగారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ... 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. ఈ రోజునే భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. గతంలో దీనిని 'నేషనల్ లా డే'గా జరుపుకునేవారము. డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ 125వ జయంతోత్సవమైన 2015వ సంవత్సరము నుండి భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని అన్నారు. 1947లో స్వాతంత్ర్యానంతరం డిసెంబరు మాసంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికై డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన 7గురు (అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్ గోపాలస్వామి, కె ఎం మున్షి, మహమ్మద్ సాజుల్లా, బి ఎల్ మిట్టల్, డిపి ఖైతాన్ ) సభ్యులతో డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ యొక్క రిపోర్టును 1949 నవంబరు 26న ఆమోదించి 1950 జనవరి 26 నుండి అమలులోకి తేవడం జరిగింది. రాజ్యాంగం వ్రాయడానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల సమయం పట్టింది. సుమారు దీనికైన ఖర్చు 64 లక్షల రూపాయలు. రాజ్యాంగం ఆమోదించినప్పుడు అందులో 395 ఆర్టికల్సు, 22 భాగాలు, 8 షెడ్యూల్స్ తో రూపొందించారు. భారత రాజ్యాంగాన్ని ప్రేమ్ బిహారీ నారాయన్ రాయ్ జాదా ఇటలీ కాలీగ్రఫీ స్టైల్ లో చేతి వ్రాతతో ఆంగ్లము, హిందీ భాషలలో వ్రాశారు. కాలక్రమేణా సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పరిపాలనా సౌలభ్యం కొరకై ఇప్పటికి 106 పర్యాయాలు భారత రాజ్యాంగాన్ని సవరణలు చేయడం జరిగింది అని అన్నారు. ప్రస్తుత రాజ్యాంగంలో 448 ఆర్టికల్సు, 25 భాగాలు, 18 షెడ్యూల్స్ ఉన్నాయి. రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. కొన్ని సవరణలలో మెజారిటీ రాష్ట్ర శాసనసభల ఆమోదము కూడా అవసరం. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. అలాగే అధిక పర్యాయాలు సవరణలు పొందిన రాజ్యాంగం కూడా మనదే. మన రాజ్యాంగం భారత పౌరులందరికీ న్యాయము, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి లక్షణాలను అందిస్తుంది. భారత రాజ్యాంగ పీఠిక రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాన్ని తెలియజేస్తుంది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26 నుండి ఇండియా సర్వ సత్తాక, ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యంగా అవతరించింది. అందువలననే మనము ప్రతి యేటా జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నాము అని అన్నారు. భారత రాజ్యాంగం కుల,మత,ప్రాంత,లింగ,భాషా వివక్షతలు లేకుండా అందరికి అన్నీ అందిస్తూ ఉన్నది. రాజ్యాంగ విధులకు లోబడి సుపరిపాలన కొనసాగించడానికి రాజ్యాంగంలో మూడు వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి అధ్యాపకులు బసవయ్య , సత్యనారాయణ ,లింగయ్య,బిక్షవయ్య,కిషోర్, అంజి,డాక్టర్ లింగరాజు విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కాలనీలో అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 26 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనిలో మంగళవారం తెల్లవారుజామున మద్యం మత్తులో ఉన్న అపరిచిత వ్యక్తి స్థానిక యువకుడు శివపై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో గాయపడిన శివను వెంటనే హయత్ నగర్ లోని సన్‌రైజ్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సన్‌రైజ్ హాస్పిటల్‌కు వెళ్లి బాధితుడు శివను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం మత్తులో దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ప్రజల భద్రత తమకు అత్యంత ముఖ్యమైనదని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సన్ రైజ్ హాస్పటల్ జనరల్ మేనేజర్ జక్కి సార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంతాల వారీగా క్రియేటర్ అవార్డులను ప్రారంభించిన మామ్‌జంక్షన్



**జూబ్లీహిల్స్,నవంబర్26(ప్రజాజ్యోతి) :** భారతదేశంలో దాదాపు రూ. 3,500 కోట్ల విలువైన ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ పరిశ్రమ స్థానిక ప్రజలకు మరింత చేరువవుతున్న తరుణంలో, మామ్‌జంక్షన్ సంస్థ హైదరాబాద్ వేదికగా ఎం పాక్ట్ అవార్డుల పేరుతో ఒక కొత్త కార్యక్రమాన్ని ఇవాళ ప్రారంభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతాల వారీగా క్రియేటర్లను గుర్తించే భారతదేశపు మొట్టమొదటి కార్యక్రమం ఇదే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా, స్థానికంగా, ప్రాంతీయ భాషల్లో తమ కంటెంట్ ద్వారా విశేష ఆదరణ పొందుతున్న తల్లులైన ఇన్ఫ్లుయెన్సర్లను గుర్తించి వారిని గౌరవించనున్నారని అన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి వందకు పైగా మామ్ క్రియేటర్లు, ఇండస్ట్రీ ప్రముఖులు హాజరయ్యారు. పేరెంటింగ్, వెల్నెస్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, లైఫ్‌స్టైల్ వంటి విభాగాల్లో మొత్తం 20 మందికి పైగా విజేతలకు అవార్డులు అందించారు. వీరిలో లహరి అరుంధతి స్టార్ మామ్ ఇన్ఫ్లుయెన్సర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకోగా, మాధురి కృష్ణ 'బెస్ట్ యూట్యూబ్ మామ్ ఇన్ఫ్లుయెన్సర్' అవార్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మామ్‌జంక్షన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ నటాషా గర్యాలి, డానోన్ ఇండియా సీఎంఓ ప్రియాంక వర్మ పాల్గొన్నారు. మామ్‌జంక్షన్ 2026 నాటికి ఈ ఎం-పాక్ట్ అవార్డులను చెన్నై, త్రివేండ్రం, కోల్‌కతా, జైపూర్, అహ్మదాబాద్, బెంగళూరు, ముంబయి సహా మొత్తం 10 నగరాలకు విస్తరించాలని నిర్ణయించింది. ప్రతి నగరంలోనూ స్థానిక క్రియేటర్లను, ప్రాంతీయ భాషా విభాగాలను గౌరవించాలనే లక్ష్యంతో, భారతదేశంలో మొట్టమొదటి వికేంద్రీకృత క్రియేటర్ గుర్తింపు కార్యక్రమాన్ని నిర్మించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇది ఆయా ప్రాంతాల ప్రత్యేక వ్యవస్థలను చాటిచెబుతుందన్నారు.

## నేటి తరానికి దీక్షా దివాస్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మ లోని తెలంగాణ భవన్ లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతంపై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తో పాటుగా మాజీ మంత్రి %ు% ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రావు , ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , మర్రి రాజశేఖర్ రెడ్డి , బండారి లక్ష్మారెడ్డి , పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు "దీక్షా దివాస్" అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న "దీక్షా



దివాస్" ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి భిక్షో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మరియు జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని పద్మశాలి సమాజం డిమాండ్

### - పద్మశాలి యువనేత పున్న కైలాష్ నేతకు అండగా గాజులరామారం పద్మశాలి సంఘం ఏకతాటిలో

**కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి)** గాజులరామారంనల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి పద్మశాలి యువ నాయకుడు పున్న కైలాష్ నేతకు అవకాశం ఉన్నవచ్చిన్న నేపథ్యంలో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యవహారంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ గాజులరామారం పద్మశాలి సంఘం ప్రకటన విడుదల చేసింది. పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ, కైలాష్ నేత రాజకీయంగా ముందుకు రావడాన్ని అడ్డుకునేందుకు "రాజకీయ ఈర్ష్యతో చర్యలు తీసుకుంటున్నారని" ఆరోపించారు. ఈ చర్యలు సమాజం అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి పద్మశాలికి ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ "పద్మశాలి సమాజం నుండి ఎదుగుతున్న ప్రతిభావంతుల నాయకులను ఓర్చుకోలేని స్వార్థపూరిత, అగ్ర వర్గాల నేతల వైఖరి అసహన దృక్పథానికి నిదర్శనం. మన నాయకుల ఎదుగుదలకు అడ్డుపడే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. అదే సందర్భంగా పున్న



కైలాష్ నేతకు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాజకీయాలకు అతీతంగా సమాజం ఐక్యంగా ఉండి, పద్మశాలీల రాజకీయ ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. సంఘం నేతలు రాష్ట్ర కాంగ్రెస్ హైకమాండ్‌కి పిలుపునిస్తూ, "పద్మశాలి సమాజం భావాలను గౌరవించాలి. మనస్ఫూర్తిగా పనిచేస్తున్న నాయకులపై అన్యాయ ఆరోపణలు, కుట్రలు సహించబోవు" అని తెలిపారు. పద్మశాలి సమాజం హక్కులకూ, పద్మశాలి యువ నేతల ఎదుగుదలకు అడ్డుపడే చర్యలను భవిష్యత్తులో కూడా ఎదుర్కొంటామని హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపా రు ..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీ చిత్తరమ్మ గుడి దర్శనం అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..



## నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల రియూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడిపిఎల్, వైఎంఎస్ కాలనీలోని నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల రియూనియన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొనడం జరిగింది.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమంది ఉత్తములను తయారుచేసిందని కొనియాడారు... భావితరాల భవిష్యత్తు నాలుగు గోడల మధ్య భద్రపరిచి ఉందని కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఎంఎల్వో రమేష్ , ఎంఈవో జెమినీ , సిఐ గడ్డం మల్లేశ్, డైరెక్టర్ ఇందిరా , కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ, అరువ శంకరయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఓల్డ్ బోయిన్ పల్లి ప్రసన్న బాలాంజనేయ స్వామి భవాని శంకర దేవస్థానం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా



**బోయిన్ పల్లి, నవంబర్ 26. (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి వెస్లీ టీచర్స్ కాలనీ శ్రీ వల్లి%-%దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మహోత్సవాన్ని మరింత భక్తిమయంగా మార్చారు. అలాగే స్వయంభు శ్రీ ప్రసన్న బాలాంజనేయ స్వామి %-% సహిత భవాని శంకర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వాహకులు సకల విధాలుగా ఏర్పాట్లు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, ఆలయ కమిటీ ధర్మకర్త ఎం. నారాయణరావు, జి వి ఎస్ రావు, రామారావు, ఎల్లయ్య, బి. సురేష్, రమేష్, పాపారావు, నరేష్, సంపత్, విజయ్, శ్రీనివాస కాలనీ మహిళలు, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొర్విచెడ్ మల్లన్న జాతర

### -భారీగా తరలివచ్చిన భక్తులు

### -ఊరేగింపుతో పల్లకి సేవ



**బషీరాబాద్ నవంబర్ 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామ శివారిలో వెలిసిన మల్లన్న జాతర ఉత్సవాలు పల్లకి సేవ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రాంతంలో వివిధ గ్రామాల నుండి మల్లన్న భక్తులు భారీగా చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కొర్విచెడ్ గ్రామం నుండి పల్లకి సేవ డోలు డప్పులు వాయిద్యంతో కేరింతలు కొట్టుకుంటూ మల్లన్న దేవాలయానికి చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి పూజారిచే నైవేద్యం చేయించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య, శ్రీనివాస్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ భావనలతో రాజ్యాంగ రక్షణకే పిలుపునిచ్చిన దళిత నాయకులు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 26(ప్రజా జ్యోతి)** భారతజాతి ఆత్మ మన రాజ్యాంగం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సూరారం బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ భవన్లో దళిత ఐక్యవేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భుదాల అమర్ బాబు రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జై జేమ్స్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యం ఇచ్చిన అమూల్యమైన వారసత్వం రాజ్యాంగం కేవలం పరిపాలన నియమాల పుస్తకం కాదు రాజ్యాంగం న్యాయం సమానత్వం స్వేచ్ఛ భాషలు మతాలు సంస్కృతి వివిధ వర్గాలతో కూడిన మన దేశాన్ని ఒక్క గూటికి నిలిపేందుకు రాజ్యాంగం అసలైన బలం రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులనే కాదు బాధ్యతలను కూడా గుర్తించి నిర్ధారించింది స్వాతంత్రం తరువాత దేశ నిర్మాణానికి బాటలు వేసిన అంబేద్కర్ వంటి మహానుభావుల త్యాగం దూర దృష్టి వల్లనే ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు దిశగా ప్రస్తావని మొదలైనది భారత రాజ్యాంగం దినోత్సవం ఫార్మాలిటీగా కాకుండా ప్రతి భారత పౌరుడు బాధ్యతగా గుర్తించి ప్రమాణ పూర్వకంగా పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు ప్రజా జీవితాల్లో ప్రతిభంభించే జీవశక్తిగా మన రాజ్యాంగాన్ని మనం చూడాలని రాజ్యాంగ రక్షణ మన చేతుల్లోనే ఉందని అన్నారు భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా అమలు చేయడమే మన కర్తవ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ మట్ట నరసింహులు కాట్టం దేవయ్య బూర్గు రవి బి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కార్పొరేటర్ నరసింహ యాదవ్





**బోయిన్‌పల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5లో బుధవారం జరిగిన ధర్మయ్య%-%లక్ష్మి వారి నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన కార్పొరేటర్, వారి కొత్త ఇంటిలో శాంతి%-%సమృద్ధి నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన్వీర్, మణికంఠ, వీరేష్, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో దర్జగా చెరువులు, కుంటలు కబ్జా పై అధికారులు చర్యలు తీసుకోవాలి

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసిన**
**- జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 26,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లాలో యథేచ్ఛగా రాజకీయ నాయకుల అనుచరగణం దర్జగా చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాల్వలు కబ్జాలు చేస్తన్న కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఈ నెల 21 న కొనసాగిన తెలంగాణ జనం బాటలో పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత కు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఓవైపు జిల్లాలో చెరువులు, కుంటల ఆక్రమణ, కాల్వల కబ్జాలపై హైడ్రా దూకుడు పెంచినప్పటికీ అక్రమార్కుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా ఔటర్‌రింగ్ రోడ్డుకు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల్లో చెరువులు, కుంటల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి రాజకీయ నాయకులు రియల్ఎస్టేట్ వ్యాపారులు ఇరిగేషన్ అదికారుల సహాయసహకారాలతో పాత తేదీల్లో ఎన్ఓసీలు తీసుకుని ఎఫ్‌టీఎల్ లోపల కూడా



మట్టిపోసి చెరువులను పూడ్చివేసి ఇండ్ల నిర్మాణానికి విక్రయిస్తున్నారు. దీంతో జిల్లాలోని విలువైన చెరువు, కుంటల భూములు అక్రమార్కులు వశపరుచుకుని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. అని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని హైడ్రా కమీషనర్ ఎ.వి రంగనాథ్ గారిని కలసి జాగృతి అధ్యక్షులురాలు కల్వ కుంట్ల కవిత కు పిర్యదులను పూర్తి వివరాలతో కార్యాలయంలో వారికి జిలా అధ్యక్షుడు పాండురంగారెడ్డి ఆద్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. శ్రీనివస్, సి,ఎచ్ విష్ణుమూర్తి, బాబూరావు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం వేడుకలు బాపూజీనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు





**బోయినపల్లి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న అమోదించగా, 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. న్యూ బోయినపల్లి బాపూజీనగర్ చౌరస్తాలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జంపన ప్రతాప్‌తో పాటు పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, నవంబర్ 25న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో అంబేద్కర్ తుది ముసాయిదాను అందజేసి, రాజ్యాంగ ప్రతులపై మొదటి సంతకాలు చేసిన చారిత్రక ఘటన గురించి ప్రతాప్ వివరిస్తూ ౧ అప్పటి నుండి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కరణ్ సింగ్, కృష్ణ, అజిత్, రామరావు, గోమతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



**మొయినాబాద్: నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ హిమాయత్ నగర్ గ్రామం శ్రీ అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగింది. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డులో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అదే గ్రామానికి చెందిన కావాలి రవిచంద్ర ముదిరాజ్ మొదటిసారి అయ్యప్ప స్వామి మాల ధరించిన సందర్భంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద మహాపడి పూజను బుధవారం ఏర్పాటు చేశాడు. ఈ పూజ కార్యక్రమం హిమాయత్ నగర్ సన్నిదానం గురుస్వామి మురళి గురుస్వామి కరకములచే జరిగింది. అజీజ్ నగర్ గ్రామానికి చెందిన నరేందర్ గౌడ్ ఆలపించిన అయ్యప్పస్వామి భజనసంకీర్తనలతో పూజ కార్యక్రమం ఎంతో వైభవపేతంగా జరిగింది. అయ్యప్పస్వామి శరణఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ పూజ కార్యక్రమంలో బాగంగా అయ్యప్పస్వామి విగ్రహానికి పాలు, పెరుగు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిద రకాల పూలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి పంచహారతులు సమర్పించిన అనంతరం 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించారు. ఈ సందర్భంగా పూజ ఆవరణ ఆధ్యాత్మికతతో వెల్లివిరిసింది. అంతకుముందు స్వామివారికి అభరణాలను ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. భక్తులు సైతం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హిమాయత్ నగర్ మాజీ వార్డు సభ్యుడు కావాలి నారాయణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్నిదానం గురుస్వామి మురళి, గురుస్వాములు ముదిగొండ మహేందర్ యాదవ్, బీసా శ్రీనివాస్ ముదిరాజ్, ఎల్గనిశ్రీశైలంగౌడ్, రాఘవేందర్, వెంకటేష్ గౌడ్, సదానందం గౌడ్, కుమార్, ఎల్గని నరేందర్ గౌడ్, వినోద్ సన్నిదానం స్వాములతో పాటు శాంతి యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జల్లెల మల్లేష్ యాదవ్, కావాలి మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీరారెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీలో జరిగిన హనుమాన్ దేవాలయ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసులతో కలిసి పాల్గొనడం జరిగింది అని జక్కిడి రఘువీరారెడ్డి అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆకాంక్ష అయిన ఈ ఆలయ నిర్మాణం నేడు ప్రారంభం అవడం, అందులో నేను భాగస్వామ్యుడిని అవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు

## ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మండల అధ్యక్షునిగా మొంగని వాస్

### - ఏకగ్రీవంగా ఎన్నికైన మొంగని వాస్



**మొయినాబాద్ : నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మండల అధ్యక్షునిగా మొంగని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొయినాబాద్ మున్సిప ల్ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన మొంగని వాస్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జీనుకుంట్ల భాస్కర్, అధికార ప్రతినిధి వద్ది నిరంజన్, ప్రధాన కార్యదర్శి కాకి వినోద్ ల ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మొయినాబాద్ మండల అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మొంగని వాస్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కర్నే శ్రీశైలం అన్నా ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితిని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, నవీన్, రాహుల్, నాగరాజు, మహేష్, రాజు, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లలో గందరగోళం

### -సర్పంచ్ రిజర్వేషన్లో కౌకుంట్లకు అన్యాయం

### - కౌకుంట్ల మాజీ వార్డు సభ్యులు మహేందర్



**చేవెళ్ల నవంబర్ 25(ప్రజా జ్యోతి):** సర్పంచ్ల రిజర్వేషన్ కేటాయింపులో కౌకుంట్ల గ్రామంకు తీరని అన్యాయం జరిగిందని మాజీ వార్డ్ మంబర్ తలారి మహేందర్ అన్నారు. 2011జనాభా లెక్కల్లో ఎన్నికల కమిషన్ కు 32మంది ఎస్ సి ఓటర్లని చూపడం అన్యాయమన్నారు. 537 మంది ఎస్ సి ఓటర్లు 168 కుటుంబాలు ఉండగా ఓటర్లను మాత్రం 32మందిగా చూపడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కౌకుంట్ల గ్రామం ఓట్ల జాబితా తప్పుల తడాకగా ఉందన్న విషయం ఇది వరకే సంబంధిత అధికారులకు పిర్యాదు చేశామన్నారు. ఐన ఓటర్ల జాబితాలో ఎలాంటి మార్పు చేయకుండా సర్పంచ్ ల రిజర్వేషన్ ప్రకటించడం పట్ల ఎస్ సి పై రాజకీయ వివక్ష చూపడమేనాన్నారు. ఈ విషయమై కోర్టులో డబ్లు పి 30011/2025 రిట్ పిటిషన్ దాఖాలు చేశామని చెప్పారు. కేసు పెండింగ్ లో ఉన్నందున ఎస్ సి రిజర్వేషన్ హెూల్డ్ లో ఉంచాలని కోరారు.

## బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య



**బషీరాబాద్ నవంబర్ 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ను బుధవారం తాండూరు డి. ఎస్. పి నర్సింగ్ యాదయ్య , తాండూరు రూరల్ సిఐ ప్రవీణ్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంలో ఎస్ఐ నుమాన్ అలీ డీఎస్పీకి సీఐ కి పూల బోకే అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి లో విధుల పట్ల శాంతి భద్రతలపై నిఘా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖకు అందించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐ నుమాన్ అలీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లోక్య నాయక్, నర్సమ్మ, పిసి నాగేంద్ర, రమేష్, ఇతరులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళి అమలు కేసారం గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**మోమిన్ పేట్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండలంలో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని లిఎన్నికల ఆచరణ నియమావళి (ఎన్నికల కోడ్)లిను కఠినంగా అమలు చేస్తున్న మోమిన్‌పేట్ పోలీసు శాఖబుధవారం రోజు కేసారం గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన మోమిన్‌పేట్ ఎస్సై అరవింద్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు ప్రతి గ్రామస్థుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎస్సై అరవింద్ ప్రజలకు ముఖ్య సూచనలు వెల్లడించారు:డబ్బు, మద్యం లేదా ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలిఅభ్యర్థులు మరియు కార్యకర్తలు ఎన్నికల నియమాలు తప్పనిసరిగా పాటించాలిసామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలుఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం అని అన్నారు. గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగేవారిపై వెంటనే సమాచారం ఇవ్వాలనీ తెలిపారు. పోలీసు అధికారులు గ్రామంలోని ముఖ్య చోట్లు, సమావేశ స్థలాలు, ప్రధాన రోడ్ల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ప్రజలతో నేరుగా సంభాషిస్తూ ఎన్నికలలో ప్రతి ఓటు విలువైనదని, న్యాయమైన ఎన్నికలు జరగడానికి అందరి సహకారం అవసరమని చెప్పారు. గ్రామస్థులు కూడా పోలీసుల సూచనలను స్వాగతిస్తూ శాంతియుత ఎన్నికల కోసం తాము సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం కేసారం గ్రామంలో ఎన్నికల ప్రశాంత నిర్వహణకు మరింత తోడ్పడేలా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఓటు హక్కును విద్యార్థులు ఎలా వినియోగించుకోవాలి








**మోమిన్ పేట్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** ప్రధానోపాధ్యాయుడు ఏ గౌరీ శంకర్ నేడు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్ సూచించారు బుధవారం మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఓటు హక్కును ఇలా వినియోగించుకోవాలని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసుగల ప్రతి వ్యక్తికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా విద్యార్థులకు ఓట్లు ఎలా వేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ పీటర్స్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే



**బోయిన పల్లి,నవంబర్ 26. (ప్రజా జ్యోతి):** విద్యార్థుల కు చిన్నతనము నుండి నైతిక విలువలు , క్రమశిక్షణ , శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిదల్సిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తీసుకోవాలని మిలిటరీ కర్నల్ హిమవంత్ రెడ్డి పేర్కొన్నారు . బోయినపల్లి సీతారాంపురారం సెయింట్ పీటర్స్ హై స్కూల్ టెన్ ప్లస్ టు ఇంటర్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థులకు మైల్ స్టోన్ ఆఫ్ ప్రైడ్ పేరిట గ్రాడ్యుయేషన్ డే కార్యాక్రమాన్ని బుధవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిలిటరీ కర్నల్ హిమవంత్ రెడ్డి అతిథిథులుగా సెయింట్ పీటర్స్ విద్యాలయాల అధిపతి టి బాల రెడ్డి, కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు . ఈ సందర్భాంగా విద్యార్థులకు పట్టాలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ , ధైర్యం , దేశభక్తి , జీవితాన్ని సాగించాలని పిలుపునిచ్చారు , విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు సాధించి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నా రు. గ్రాడ్యుయేషన్ అనంతరం తరగతి గది నుంచి వర్క్‌ప్లేస్‌కు మారుతారని, వేసే ప్రతి అడుగు ఆచితూచి వేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం టి బాల రెడ్డి మాట్లాడుతూ .. తమ విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు, క్రమశిక్షణ నేర్పిస్తున్నామని అన్నారు విద్యార్థులకు చదువు తోపాటు ఆట పాట , సంస్కృతి సంప్రదా యాల పైన అవగాహనా కల్పించడానికి అన్ని మతాల పండుగలను నిరవహిస్తుంటామని తెలిపారు .ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్బంగా విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు, కార్యక్రమం లో పాటశాల డైరెక్టర్ అరుణ రెడ్డి ప్రిన్సిపాల్ సువర్ణ లతోపాటు ఉపాధాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గున్నారు.

